



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 281 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 29 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## ఆర్థిక కష్టాలున్నా హామీలు
# నిలబెట్టుకోవాలి



**మహిళలకు ఉచిత బస్సు... ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15 నుంచే అమలు**

**ఎన్నికల వేళ సూపర్ సిక్స్ హామీలు**

**హామీల అమలుకు కసరత్తులు చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై నేడు అధికారులతో చంద్రబాబు సమీక్ష**

**అదనంగా 2,536 బస్సులు అవసరం**

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు 'సూపర్ సిక్స్' లో మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ విద్యుత్ ఆధారిత ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని... అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి. ఆర్టీసీనే పవర్ - మిగతా2లో



## ఐఎస్ఎస్ నుంచి శుభాంశు వీడియో కాన్ఫరెన్స్‌లో
## ప్రధాని మోదీ

- శుభాంశు శుక్లాకు ప్రధాని మోదీ దశుభాకాంక్షలు
- అక్కడ మిషన్ విజయవంతం కావాలి
- భవిష్యత్‌లో శుభాంశు శుక్లా మరిన్ని విజయాలు సాధించాలి




## రా చీఫ్‌గా పరాగ్ జైన్

- ప్రస్తుత 'రా' చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30వ తేదీతో ముగియనుంది.
- జూలై 1న పరాగ్ జైన్ కొత్త చీఫ్‌గా బాధ్యతలు చేపడతారు
- పస్తుతం ఆయన ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ అధిపతిగా సేవలందిస్తున్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో
# నేరాల సంఖ్య తగ్గింది

**సాంకేతికత వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందంజలో ఉంది**

**మోడల్ పోలీసు స్టేషన్లు జిల్లా మొత్తం విస్తరించాలని..**

**సురక్ష యాప్, సురక్ష డివైస్‌ల వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతుంది**

**హెూంమంత్రి వంగలపూడి అనిత**



## దేశంలోనే
## తొలి డిజిటల్ హైవే

- నిబంధనలు ఉల్లంఘిస్తే క్షణాల్లో చలాన్!
- మున్ముందు ఇవి స్మార్ట్‌రూపు సంతరించుకోబోతున్నాయి




**'పెట్టుబడులు తెచ్చిందేమో జగన్..**

# ప్రచారమేమో చంద్రబాబుది

- చంద్రబాబు నాయుడు చెప్పే పెట్టుబడులన్నీ కట్టుకథలే
- కోటి ఉద్యోగాలు అంటూ 1999లో చెప్పి కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు
- 2014లో కూడా 25 లక్షల ఉద్యోగాలు, పది లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తానని కథలు వినిపించారు
- 2024లో కూడా 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అంటూ మళ్ళీ మోసం చేశారు
- ఎన్టీపీసీ లక్షా పదివేల కోట్ల విలువైన ఎంఓయూని జగన్ ప్రభుత్వంలో చేసుకుంది
- అన్ని అనుమతులు, భూకేటాయింపులన్నీ జగనే చేశారు.

## జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే
# అసెంబ్లీకి రావాలి

- హామీలు అమలు చెయ్యకే 11 సీట్లకు పరిమితం చేశారు
- ఏ మొహం పెట్టుకొని ప్రజల్లోకి వెళతారు
- జగన్ ఇంకా సీఎం అనే భ్రమలో ఉన్నారు
- జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు కూడా తుంగలో తొక్కారు
- విలువలతో కూడిన రాజకీయం అవసరం
- వైసీపీపై మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫైర్



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్**

ప్రభుత్వ పాలనను విమర్శించే నైతికత, స్థాయి వైసీపీకు లేదని, గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పినా వైసిపి వాళ్లు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ,ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు.శనివారం రామచంద్రపురంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలన, అభివృద్ధి,సంక్షేమం చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు మదన పడుతూ వారి ఉనికిని కాపాడుకునేందుకు చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోను గుర్తు చేస్తూ (రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో) పేరుతో వైసీపీ నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.ఏడాది పాలనలోనే 90 శాతం ఎన్నికల హామీలు, ఎన్నికల్లో ఇవ్వని హామీలు సైతం,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం,వైసీపీ నాయకులకు కనిపించుట లేదా,అని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు, పింఛన్లు పెంపు, మహిళలకు - మిగతా2లో




**నిజాలు బయటపడుతుంటే**

# ట్యాపింగ్ దొంగలకు భయం పట్టుకుంది

- మహా న్యూస్ కు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి
- మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల
- ఇది బీఆర్ఎస్ గూండాల పనేనని తీవ్ర ఆరోపణ
- గతంలో తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని వెల్లడి
- ట్యాప్ చేసిన ఆడియోను వైవీ సుబ్బారెడ్డి తనకు వినిపించారని వ్యాఖ్య
- నిజాలు బయటపడుతున్నాయనే భయంతోనే దాడులని విమర్శ
- బీఆర్ఎస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్

# 'పెట్టుబడులు తెచ్చిందేమో జగన్..
# ప్రచారమేమో చంద్రబాబుది

**తాడేపల్లి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పే పెట్టుబడులన్నీ కట్టుకథలేనని విమర్శించార వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్. ఆయన సీఎం అయిన ప్రతీసారి ఇలాంటి కట్టుకథలే చెప్పుకుంటూ ఉంటారని మండిపడ్డారు. శనివారం, జూన్ 28 తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన పోతిన మహేష్.. కోటి ఉద్యోగాలు అంటూ 1999లో చెప్పి కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదనే విషయాన్ని పోతిన మహేష్ గుర్తు చేశారు. ' 2014లో కూడా 25 లక్షల ఉద్యోగాలు, పది లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తానని కథలు వినిపించారు. 2024లో కూడా 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అంటూ మళ్ళీ మోసం చేశారు. ఇలా ప్రతిసారీ దారుణమైన అబద్దాలు చెప్పి జనాన్ని వంచిస్తూనే ఉన్నారు. కోటి యాభై లక్షల మంది నిరుద్యోగులు రాష్ట్రంలో ఉన్నట్టు చంద్రబాబుకు చెందిన ఎల్లోమీడియానే చెప్పింది. మరి ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు?, ప్రపంచంలో ట్రెండింగులో ఉన్న నాలుగు పదాలను పట్టుకుని అది తానే చేశానంటూ భజన చేయించుకోవటం చంద్రబాబుకు అలవాటు. చంద్రబాబు చెప్పే మాటలు హంబక్కేనని ప్రజలు గుర్తించాలి. జగన్ తెచ్చిన పరిశ్రమలను కూడా తానే తెచ్చినట్టు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. ఎన్టీపీసీ లక్షా పదివేల కోట్ల విలువైన ఎంఓయూని జగన్ ప్రభుత్వంలో చేసుకుంది. అన్ని అనుమతులు, భూకేటాయింపులన్నీ జగనే



చేశారు. కానీ చంద్రబాబు చేసినట్టు భజన చేసుకుంటున్నారు ఇలా అనేక ప్రాజెక్టులను జగన్ తెస్తే చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నారు. పెట్టుబడులు తెచ్చేది జగన్, ప్రచారం చేసుకునేది చంద్రబాబు. కూటమి నేతల బెదిరింపులు, దాడులకు పారిశ్రామిక వేత్తలు పారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అసలు ఎవరైనా పెట్టుబడులు పెట్టటానికి వస్తారా?, బాలాజీగోవిందప్ప లాంటి పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలను అరెస్టులు చేసి జైల్లో పెడితే ఇక ఎవరు పెట్టుబడులు పెడతారు?, జిందాల్ కూడా చంద్రబాబు ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేక మహారాష్ట్రకు పారిపోయారు. తాడిపత్రిలో ఆదినారాయణరెడ్డి అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీపై దాడి చేయించారు. పల్నాడులో టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సిమెంట్ ఫ్యాక్టరీలపై దాడి చేయించారు. శ్రీకాకుళం, శ్రీకాళహస్తిలలో అక్కడి ఎమ్మెల్యేలు కమిషన్ల కోసం వేధించలేదా?, మైహోం వారి సిమెంట్ ఫ్యాక్టరీపై వేధింపులకు పాల్పడలేదా?, కృష్ణపట్నం పోర్టు నుండి కమీషన్లు ఇవ్వలేదని సోమిరెడ్డి దాడి చేశారు. కమీషన్లు ఇవ్వకపోతే ఎమ్మెల్యేలు సీజ్ ద ఫ్యాక్టరీ అంటున్నారు. ఇలాంటి వారి వలన రాష్ట్రానికి ఎలా పెట్టుబడులు వస్తాయి?, అశోక్ లేలాండ్ 2021లో జగన్ హయాంలోనే ఉత్పత్తి ప్రారంభించింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ లో లిస్టింగ్ కూడా అయింది. కానీ లోకేష్ వెళ్ళి మళ్ళీ ప్రారంభిస్తున్నట్టు బిల్డప్పులు ఇచ్చారు డైకిన్ సంస్థ 2022లో జగన్ హయాంలో ప్రారంభిస్తే దాన్ని కూడా చంద్రబాబు తన ఖాతాలో వేసుకున్నారు. ఎవరి హయాంలో ఎన్నెన్ని పరిశ్రమలు వచ్చాయో చర్చకు సిద్దమా?, చంద్రబాబు బినామీ కంపెనీలకు వేల కోట్ల విలువైన భూములను కట్టబెడుతున్నారు. ఎకరం 99 పైసలకే ఎవరికోసం ఇస్తున్నారో చంద్రబాబు, లోకేష్ సమాధానం చెప్పాలి. రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమలు ఏమీ లేవు. ఉద్యోగాల కల్పన అనేదే జరగటం లేదు. కానీ వేల కోట్ల విలువైన భూములను తమ బినామీ కంపెనీలకు దోచి పెడుతున్నారు. దీనిపై ప్రజలు ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించాలి' అని పోతిన మహేష్ పేర్కొన్నారు.

# కాటమనేని భాస్కర్‌కు స్థానచలనమేనా

**విజయవాడ :** ఏపీ సీఆర్డీఏ కమిషనర్‌కు స్థాన చలనం తప్పదని అధికార వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. నాలుగేళ్లలో అమరావతికి ఓ రూపునివ్వాలని భావిస్తున్న కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సీఆర్డీఏ అధికారుల పనితీరు లేదని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏపీ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ– సీఆర్డీఏ బాధ్యతల్ని కాటమనేని భాస్కర్‌కు అప్పగించారు. కొద్ది నెలలకే మంత్రి నారాయణతో పొసగక పోవడంతో ఆయన్ని బదిలీ చేశారు. మంత్రి నారాయణ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయక పోవడంతోనే కాటమనేని భాస్కర్‌ను సీఆర్డీఏ బాధ్యతల నుంచి తప్పించారనే ప్రచారం జరిగింది.కాటమనేని బదిలీ వ్యవహారంపై ముఖ్యమంత్రి స్థాయిలో అధికారులకు సర్ది చెప్పాల్సి వచ్చింది. కాటమనేని భాస్కర్ బదిలీ తర్వాత కన్నబాబుకు సీఆర్డీఏ కమిషనర్ పదవి దక్కింది.కమిషనర్ మారినా ఆ తర్వాత కూడా సీఆర్డీఏలో పాలనా వ్యవహారాల్లో ఎలాంటి మార్పు రాలేదనే అసంతృప్తి మంత్రి నారాయణలో ఉంది. ఈ క్రమంలో సీఆర్డీఏ సమీక్ష సమావేశాల్లో ముఖ్యమంత్రి అధికారులు, పురపాలక శాఖ మంత్రిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాజధాని పనుల్లో వేగం లేకపోవడం, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు ముందుకు సాగక పోవడం సీఆర్డీఏ సమీక్షల్లో ప్రస్తావనకు వచ్చింది. రాజధాని పనుల విషయంలో అలసత్వాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారుల నుంచి తనకు సహకారం లభించడం లేదని మంత్రి నారాయణ వాపోతున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.సీఆర్డీఏలో పనులు మందకొడిగా సాగుతుండటంపై టీడీపీ స్ట్రాటజీ బృందం కొందరు అధికారుల్ని కీలక బాధ్యతల నుంచి తప్పించాలని సూచించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కీలక బాధ్యతల్లో ఉన్న కొందరు అధికారులు గతంలో వైసీపీ నేతలతో అంట



కాటమనేని భాస్కర్ (పాతచిత్రం)

కాగారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు అధికారుల్ని సీఆర్డీఏ నుంచి తప్పించాలని టీడీపీ స్ట్రాటజీ బృందం సిఫార్సు చేసినా కమిషనర్ వాటిని పట్టించుకోలేదని తెలుస్తోంది.మరోవైపు సీఆర్డీఏలో కీలకమైన పనులు ఏడీసీ ఆధ్వర్యంలో జరుగుతుంటే, భూసేకరణ పనులు సీఆర్డీఏ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఏడీసీకి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీ పార్థసారథి సారథ్యం వహిస్తున్నారు. ఏడీసీ ఏర్పాటైనప్పటి నుంచి ఆ స్థానంలో ఆమె ఉన్నారు. ఏడీసీకి రెగ్యులర్ ఐఏఎస్ అధికారి లేకపోవడంతో కింద స్థాయి సిబ్బంది ఆడింది ఆటగా సాగుతోంది. సీఎం సమక్షంలో జరిగే సమీక్షల్లో కింది స్థాయి అధికారులపై ఆధారపడాల్సి వస్తోందని అధికార వర్గాలు చెబుతున్నాయి.ఈ క్రమంలో ఏడీసీ, సీఆర్డీఏలలో ఎవరు ఏ పనిచేస్తున్నారనేది కనీసం ఆ శాఖ మంత్రికి కూడా తెలియదని, సమీక్షలో చివాట్లు మాత్రం మంత్రికి దక్కుతున్నాయని చెబుతున్నారు. ఏడీసీ–సీఆర్డీఏల మధ్య సమన్వయం లేక పోవడంతో ఎవరి దారి వారిదే అన్నట్టు ప్రస్తుతం వ్యవహారం సాగుతోంది.ఏడీసీ, సీఆర్డీఏ ఉద్యోగ నియామకాల్లో ఏమి జరుగుతుందో కూడా ఎవరికి తెలియడం లేదు. సీఆర్డీఏలో పరిమిత సంఖ్యలో శాశ్వత ఉద్యోగులు ఉండటంతో ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన వారితో పాటు కాంట్రాక్టు ఉద్యోగుల్ని నియమించుకున్నారు. ఈ క్రమంలో ఎవరికి నచ్చిన వారిని వారు ఉద్యోగాల్లో పెట్టేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు సీఆర్డీఏలో కీలక బాధ్యతలు నిర్వర్తించే అధికారి తన స్థానం మారినపుడల్లా తనతో పాటు ఆరుగురు సిబ్బందిని వెంట తీసుకు వెళ్లడం రివాజుగా మారింది. డ్రైవర్, అడెండర్, సీసీ వంటి వారిని ఎక్కడకు వెళితే అక్కడకు బదిలీ చేయించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. సాధారణంగా ఏ శాఖకు సంబంధించిన సిబ్బంది అదే శాఖలో కొనసాగాల్సి ఉన్నా సదరు అధికారి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా రెండో దశ ల్యాండ్ పూలింగ్‌కు ఏపీ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో 2014–16 మధ్య కాలంలో సమీకరించిన 34వేల ఎకరాలకు సంబంధించి రైతుల వాటా ఫ్లాట్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. రైతులకు ఇచ్చిన ఫ్లాట్లలో మౌలిక సదుపాయాల లేకపోవడంపై వారి నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో రెండో దశ సమీకరణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రైతుల ఫిర్యాదులను పరిసీఆర్డీఏలో జరుగుతున్న పరిణామాలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి దాని బాధ్యతల్ని సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత కమిషనర్ కన్నబాబును రాజ్‌భవన్‌లో గవర్నర్ కార్యదర్శిగా నియమించనున్నట్టు వార్తలు వెలువడ్డాయి. ప్రస్తుతం గవర్నర్ కార్యదర్శిగా ఉన్న హరిజవహర్‌లాల్ జూన్ 30న పదవీ విరమణ చేయనుండటంతో ఆ పోస్టులోకి కన్నబాబును పంపే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఆయన స్థానంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి కృష్ణబాబుకు సీఆర్డీఏ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది

# హై లెవల్ సరే...కేడర్ సంగతేంటీ

కాకినాడ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ మధ్య తరచూ ఒక వ్యాఖ్య చేస్తున్నారు. కూటమిని ఎవరూ విడదీయలేరంటున్నారు. తమ మిత్రత్వాన్ని చెడగొట్టే పనిచేయలేరని అంటున్నారు. కరెక్టే.. టీడీపీ, జనసేన, బీజేపీ 2029 ఎన్నికల్లో కూడా కలసి పనిచేస్తాయి. అందులో ఎవరికీ పెద్దగా సందేహం లేదు. ఎందుకంటే 2024 లో జరిగిన ఎన్నికల్లోనే వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయంటే వచ్చే ఎన్నికల్లో విడిపోతే పడిపోక తప్పదని ముగ్గురికీ తెలుసు. చంద్రబాబు నాయుడు కానీ, నరేంద్ర మోదీ కావచ్చు.. పవన్ కల్యాణ్ అనుకోవచ్చు. తాము ముగ్గురం కలసి ఉంటే విజయం మరొసారి ఖాయమన్న విశ్వాసం ముగ్గురిలోనూ కనపడుతుంది. అందుకే చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇద్దరూ మరొకసారి కలిసే పోటీ చేస్తామని చెబుతుండం, జగన్ అధికారంలోకి రానివ్వబోమని చెబుతుండటాన్ని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇది వింటానికి చాలా బాగుంటుంది. పవన్ కల్యాణ్ చెప్పినట్లుగానే సినిమాల్లో ఆ డైలాగులు బాగుంటాయి. బయట అంటే తొక్కి నారతీస్తాం అని హెచ్చరించారు. అలాగే స్టేజీ పై మాట్లాడిన మాటలు బాగానే ఉంటాయి. విజయం తమదేనని, కూటమి విడిపోదని చెప్పుకోవచ్చు. కానీ వేదిక కింద పరిస్థితి ఏంటన్నది పవన్ కల్యాణ్ కు అర్థమవుతుందా? అని ఆ పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. తన సొంత పార్టీ నేతలపైనే అనుమానంతో పవన్ కల్యాణ్ ఒక కన్నువేసి ఉంచడమే కాకుండా సర్వేలు కూడా చేయించుకోవడం చూస్తుంటే ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఎంత మాత్రం ఉందో తెలుసుకునే ప్రయత్నం అయినా ఉండాలి. లేకుంటే వారి గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలన్న తపన కావచ్చు మోదీ.. పవన్... చంద్రబాబు ఈ ముగ్గురు కలసి నడుస్తారు. పోటీ చేస్తారు కూడా. అందులో వివాదమే లేదు. కానీ కిందిస్థాయి క్యాడర్



కదా కలసి నడవాల్సింది. సామాజికవర్గాలు కదా కలసి పనిచేయాల్సింది. ద్వితీయ శ్రేణి నేతలు కదా కట్టడిగా ఉండాల్సింది. కానీ ప్రస్తుతం ఏడాదిలోనే కూటమి పార్టీల్లో మూడింటిలో క్యాడర్ సంతృప్తిగా లేదు. కొద్దో గొప్పో కొంత శాతం ఎక్కువగా క్యాడర్ సంతోషంగా ఉంది తెలుగుదేశం పార్టీలోనే. ఎందుకంటే పనులు జరుగుతున్నవి వారికే. కాంట్రాక్టులు దక్కుతున్నవి వారికే. చిన్నచిన్న పనులతో పాటు నామినేటెడ్ పోస్టులు కూడా అత్యధికంగా చేజిక్కించుకుంటున్నది తెలుగు తమ్ముళ్లే. అందుకే తెలుగుదేశం పార్టీలో యాభై శాతం క్యాడర్ సంతృప్తి కరంగానే ఉంది. ఇక జనసేన విషయానికి వస్తే తాము గెలిచిన 21 నియోజకవర్గాల్లో. గెలిపించిన 154 నియోజకవర్గాల్లో సంతృప్తికరంగా లేరు. అసలు నిజం చెప్పాలంటే జనసేనఎమ్మెల్యలు ఉన్న చోట వారికంటే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జులకే పనులు ఎక్కువగా జరుగుతున్నట్లు ఆ పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అని లేదు. దాదాపు 175 నియోజకవర్గాల్లో మూడు పార్టీల క్యాడర్ మధ్య సఖ్యత లేదు. కలుపుకుని పోవాలని ప్రయత్నించే నేత లేరు. అలాగే ద్వితీయ శ్రేణి నేతల్లోనూ కలసి ఉందామన్నధ్యాస లేదు. ఒకరిపై ఒకరు కసి, పగ పెంచుకునే స్థాయికి వచ్చారు. ఏడాదిలోనే ఇలా ఉంటే ఇక మీ ముగ్గురు పైన కలసి లాభమేముందయ్యా అని సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి జనసేనాని పైన.

## ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

జనరేట్ చేసి.... ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయండి. పూర్తి స్థాయిలో కసరత్తు జరగాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**అదనంగా 2,536 బస్సులు అవసరం**

కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందని సీఎంకు అధికారులు వివరించారు.

**ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణిస్తారని అంచనా**

రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.

**అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు**

ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**57 శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే**

మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

## నిజాలు బయటపడుతుంటే
## ట్యాపింగ్ దొంగలకు భయం పట్టుకుంది

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై వార్తలు ప్రసారం చేస్తున్న మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై దాడికి పాల్పడాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. వాస్తవాలను వెలికితీస్తున్న మీడియా సంస్థపై భౌతిక దాడులకు దిగడం అప్రజాస్వామికమని ఆమె అన్నారు. "తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ పై వాస్తవాలను ప్రసారం చేస్తున్న మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై, బీఆర్ఎస్ గూండాల దాడిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఛానెల్ లో పనిచేసే సిబ్బందిపై, ముఖ్యంగా మహిళా జర్నలిస్టుల మీద దాడి హేయమైన చర్య. ఇలాంటి దాడులు మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తాయి. నా ఫోన్ ట్యాప్ చేశారు. ట్యాప్ చేసిన ఆడియోనే వైవీ సుబ్బారెడ్డి గారు నాకు వినిపించారు. ఉన్నమాట అంటే ఉలుకెక్కువ అన్నట్లు... ఫోన్ ట్యాపింగ్ విషయంలో మీ దొంగ చెవులను పసిగడుతుంటే దాడులకు దిగుతారా? వాస్తవాలు చెప్పే వాళ్లను చంపాలని చూస్తారా? అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎవరి ఫోన్లనైనా ట్యాప్ చేయవచ్చా? అడిగినోళ్లకు సైతం ట్యాప్ చేసిన కాల్ రికార్డ్స్ పంపవచ్చా? దొంగతనంగా ఫోన్లు ట్యాప్ చేసి నీచానికి ఒడిగడతారా? తీగ లాగుతుంటే డొంక కదులుతుంది అన్నట్లు సిట్ విచారణలో నిజాలన్నీ బయట పడుతుంటే, ట్యాపింగ్ దొంగలకు భయం పట్టుకుంది. తక్షణమే మహా న్యూస్ యాజమాన్యానికి బీఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు

## జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రావాలి

-మొదటిపేజీ తరువాయి

దీపం పథకం, మహిళల గౌరవం పెంచేలా తల్లికి వందనం అమలు చేశాం,ఆగస్టు 15 నుంచి మహిళల ఉచిత బస్సు ప్రయాణం,త్వరలో అన్నదాత సుఖీభవ, పథకాలన్నీ అమలు చేస్తాం,దేశంలో అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండటం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకునే మా నాయకుడు సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల హామీల్లో లేని ఎంఎస్ ఎంఈ లు ద్వారా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో



ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుచేసి నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. ఉద్యోగం కోసం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే రీతిగా అవకాశాలు కల్పిస్తుమన్నారు.అలాగే పేదవారి ఆకలి తీర్చేందుకు పట్టణాలతో పాటు గ్రామాల్లో కూడా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. వైసీపీ హయాంలో 134 ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని ఆక్షేపించారు.నా ఎస్సీ, నా బీసీ,నా మైనారిటీలు అంటూ జగన్ వారి పథకాలన్నీ ఎత్తేసారని విమర్శించారు.ఆంధ్ర ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టును గాలికి వదిలేశారు,రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. ఐదేళ్లలో ఒక నోటిఫికేషన్,జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగుల ఉసురు తీసుకున్నారు.ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా డమ్మీ కార్పొరేషన్లు పేరుకు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉపాధి చేస్తే అది సంక్షేమమా అంటూ నిలదీశారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు సైతం తుంగలో తొక్కారని,ఇదేనా మీరు చేసిన పాలన అంటూ ప్రశ్నించారు.దశలవారీగా మద్య నిషేధం అంటూ ప్రాణాంతక 'జె' బ్రాండ్లు ప్రవేశపెట్టి ఎంతోమంది ఊపిరి తీశారు.రాష్ట్రాన్ని ఆర్థిక దివాలా తీయించి 10 లక్షల కోట్ల అప్పుల భారం మా ప్రభుత్వం నెత్తిన పెట్టారు.పేదల బియ్యాన్ని కూడా పక్కదారి పట్టించి బియ్యం మాఫియా ద్వారా విదేశాలకు అమ్ముకున్నారు. గంజాయి,బెట్టింగ్ కు పాల్పడి చనిపోయిన వారిని పరామర్శలు చేస్తూ,విగ్రహాలు పెడుతూ సభ్య సమాజానికి ఏం నేర్పిస్తున్నారు అంటూ దుయ్యబట్టారు.రాష్ట్రానికి అత్యధిక టాక్స్ కట్టే జాకీ,కియా,అమర్ రాజా వంటి పెద్ద పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు ఇదేనా మీరు చేసిన అభివృద్ధి అంటూ నిలదీశారు.పల్నాడు జిల్లా నల్లపాడులో జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి చనిపోతే ఏమీ పట్టనట్టు వెళ్ళిపోయారు. ఇదేనా మీ మానవత్వం విలువలు లేవు,ఈ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున న్యాయస్థానాలను గౌరవిస్తూ నేను కామెంట్ చెయ్యనన్నారు.కానీ విలువలు ముఖ్యం,వైసిపి పార్టీ సీను అయిపోయిందని,ఇకనైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపండని,ప్రజలు క్షమించరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేస్తాం,ప్రపంచంలోనే మేటి అయిన రాజధానిని అమరావతిలో నిర్మించి భావితరాలకు,ప్రజలకు అంకితం ఇస్తాం.రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మాణం, నూతన పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపుతాం, దానితో పాటు అభివృద్ధి మా ప్రధాన అజెండా వైసీపీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అంటూ మంత్రి పేర్కొన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గేలా పి4 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థిక సమానత్వం సాధించేలా కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వెల్లడించారు.



# దోమల నియంత్రణ ద్వారా డెంగు మలేరియా అరికట్టవచ్చు

## జిల్లా వైద్య శాఖ అధికారి దుర్గారావు దొర

**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 28** దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ మలేరి యా వంటి కీటక వ్యాధులను ఆరికట్ట గలుగుతామని అధి కారులు, ప్రజల భాగ స్వామ్యంతోనే దోమల నివారణ చ ర్యలు చేపట్టి ప్రాణాంతక డెంగ్యూ ఫైలేరియా మలేరియా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకో వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దుర్గారావు దొర అన్నారు మలేరియా డెంగ్యూ ఫైలేరియా వ్యాధుల నియంత్రణపై ప్రచురించిన ప్రచార గోడ పత్రికలను స్థానిక ప్రాంతీ య ఆసుపత్రి నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దొర మాట్లాడుతూ దోమల నియంత్రణ ద్వారానే కీటక జనిత వ్యాధులను ఆరికట్టగలుగు తామ న్నారు. దోమల నివారణ పట్ల ప్రజలలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మూడు రకాల వ్యాధుల లక్షణాల పై ప్రజలకు అవగాహన కల్పించేలా సంబంధిత అధికారులు విస్తృత ప్రచారం కల్పిం చాల న్నారు. ఫైలేరియా డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు దోమల ద్వారా సంక్రమిస్తాయని, డెంగ్యూ మలేరియా ఫైలేరియా వ్యాధులు దోమ



కాటు ద్వారా సంక్రమిస్తాయని దోమలు వ్యాప్తిచెంద కుండా తగు జాగ్రత్తలు తీసుకోనేలా ప్రజలను చైతన్య వంతు లను చేయాలన్నారు. ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువైన దోమల ద్వారా మలేరియా ఫైలేరియా డెంగీ, చికున్ గున్యా, మెదడు వాపు, వంటి వ్యాధులు వ్యాప్తిస్థాయ న్నారు. నివాస పరిసరాల ప్రాంతాలలో సాధారణం గా ఆనాఫిలస్, క్యూలెక్స్, తదితర రకాల దోమలు వ్యాప్తి చెందుతాయన్నా రు. డెంగ్యూ వ్యాధిని వ్యాప్తిచేసే ఆడ దోమ ఉదయం, సాయంత్ర వేళల్లో చెమట పట్టే శరీర భాగాలపై కుట్టి రక్తాన్ని పీల్చు కొని నిల్వ ఉన్న నీటి పై గుడ్లను పెట్టి సంతానోత్పత్తి చేసుకొంటా యన్నారు. ప్రజలు ఉద యం సాయంత్రం వేళల్లో కిటికీలను మూసి ఉంచు కోవడం ద్వారా దోమలు ఇంట్లోకి ప్రవేశించకుండా చూచుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో మాత్రమే డెంగ్యూ మలేరియా దోమలు సంతానోత్పత్తి చేసేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఇంటిలో ఆరుబయట నీటి నిల్వలు లేకుండా పొడిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కీటక జనిత వ్యాధులను నియంత్రించవచ్చునన్నారు. యొక్క ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఎన్ వెంకటేశ్వరరావు, ఉప యూనిట్ ఆఫీసర్ ఆదినారాయణ, సూపర్వైజర్ కే.మేరి జ్యోతి,, జిల్లా ల్యాబ్ టెక్నిషియన్ వి.వి.వి. త్రిమూర్తులు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్ఐవి చట్టాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి



**రామచంద్రాపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** బీమాభాయి మహిళా మండలి ఆధ్వర్యంలో హెచ్ఐవి మరియు ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ చట్టం 2017 ను గూర్చి వైద్యశాఖ మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో వార్షిక సంప్రదింపుల సమావేశం రామచంద్రపురంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీమాబాయి మహిళా మండలి హెల్త్ ప్రోగ్రాం ఆర్గనైజర్ జి చంద్రకళ మాట్లాడుతూ హెచ్ఐవి చట్టాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందర్భంగా చట్టంలో ఉన్న ముఖ్యమైన అంశాలను ఆమె ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల్ లెవెల్ ఇంప్లిమెంటరు డి అర్జున్ రావు మాట్లాడుతూ చట్టాన్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి అనే విషయాలను ప్రస్తావించారు. హెచ్ఐవి ఉన్నవారిని నింద వివక్షతలకు గురి చేయడం శిక్షార్హమైన నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ మాధవి,ఎస్ రమాదేవి,బీమాభాయి మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీపీ కేతా శ్రీనివాస్ మరణం బాధాకరం : ఎంపీ



**రాజోలు విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండల పరిషత్ అధ్యక్షులు కేతా శ్రీనివాస్ మరణం బాధాకరం అని అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు. ప్రజాసేవలో పరితపించే ఆయన మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని చెప్పారు. శ్రీను ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని అలాగే ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాని తెలిపారు. శ్రీను కుటుంబానికి అండగా నిలుస్తానని ఎంపీ హరీష్ అన్నారు.

## రూ.3 లక్షల విలువైన మొబైల్ ఫోన్ల రికవరీ

### బాధితులకు అప్పగించిన రావులపాలెం టౌన్ సిఐ శేఖర్ బాబు



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం టౌన్ సర్కిల్ పరిధిలో ఇటీవల కాలంలో పలువురు పోగొట్టుకున్న ఖరీదైన మొబైల్ ఫోన్లను అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పోలీసులు రికవరీ చేశారు. రావులపాలెం పోలీసు స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టౌన్ సిఐ ఎం.శేఖర్ బాబు సుమారు రూ.3 లక్షల విలువైన ఏడు మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసారు. ఈ సందర్భంగా సిఐ శేఖర్ బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కృష్ణారావు, కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్ ఆధ్వర్యంలో చాట్ బోర్డు ద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఈ మొబైల్ ఫోన్లను రికవరీ చేసామని చెప్పారు. ప్రయాణాల్లో, బయటకు వచ్చినప్పుడు మొబైల్ ఫోన్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న వారు పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. రికవరీ చేయడంలో కృషి చేసిన పోలీసు సిబ్బంది త్రిమూర్తులు, శ్రీను, నాయడులను సిఐ అభినందించారు. తమ మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ఇచ్చిన పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## మెగా పేరెంట్ మీటింగ్ వాయిదా వేయడంపై ఆప్త కృత్ఞతలు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** జులై 5 పవిత్ర మొహర్రం పండుగ(సంతాప దినం) సందర్భంగా మెగా పి. టి. ఎమ్ 5 వ తారీకు బదులు ఏదో మరొక తేదీ జూలై నెలలో నిర్వహించటకు... మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రికి వినతి పత్రం సమర్పించిన ఆంధ్ర ప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) నాయకులు జులై 5 .2025 పవిత్ర మొహర్రం పండుగ (సంతాప దినం)ఉన్నది.. మొహరం పండుగ పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జులై 5 ఐచ్చిక సెలవు ప్రకటించింది.. అకడెమిక్ క్యాలెండర్ లో కూడా జులై 5 మొహరం ఐచ్చిక సెలవు దినం గా నమూదు చేయడం జరిగింది.. విద్య శాఖా ఉన్నత అధికారులు జులై 5 మెగా పి.టి. ఎమ్ నిర్వహించటకు ఆదేశాలు జారీచేశారు.. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిమ్ మైనారిటీ సోదరులు జులై 5న ఉపవాసం దీక్ష తొ మొహర్రం సంతపదినం జరుపుకుంటారు. ప్రభుత్వ ఉన్నతా అధికారులు మెగా పేరెంట్ మీటింగ్ ను వాయిదా వేసి జూలై నెలలో 10 న నిర్వహించటం పట్ల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు షబ్బీర్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి షానవాజ్ హుస్సేన్ మాజింద్రాణి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

## ఓటింగ్ యంత్రాల గోదాములు పరిశీలించిన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 28:** జిల్లా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వి వి ప్యాట్లు గోదాములకు పటిష్ట భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక ఎయి మ్స్ కళాశాల మూడవ అంతస్తు నందు భద్రపరి చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వివి ప్యాట్ల పరికరాల అమర్చిన గోదామును ఆయన గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతిని ధులతో కలిసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల స్థితిగ తులను పరిశీలించి, భద్రతకై చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రా లను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణం గా పటిష్ట భద్రతా నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిం దని, అనునిత్యం రెవెన్యూ, ఎన్నికల సిబ్బంది అగ్నిమాపక పోలీస్ శాఖల అప్రమ త్తంగా ఉండాలని అధి కారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలలో భాగంగా గోదాముల వద్ద సీసీ కెమెరాల పనితీరు, అగ్ని మాపక దళ పరిక రాల ఏర్పాటను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతకాలు చేశారు. భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) మార్గ దర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న జిల్లా ఎన్నికల గోదామును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతుందన్నారు. గోదాము వద్ద



విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణ తో గట్టి నిఘా ఉంచాలన్నారు. ప్రతినెల సాధా రణ తనిఖీలు నిర్వహించడంతోపాటు ప్రతి మూడు మాసాలకు ఒకసారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదాము లలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్ర పరిక రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుంద న్నారు. ఈ తనిఖీ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ వెంట ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు, తెలుగు దేశం తరపున డి రమణ కుమార్ డిఆర్ఓ రాజకుమారి ఉప తాసిల్దార్ శివరాజ్, అగ్ని మాపక పోలీస్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్ బూట్లు పంపిణీ




**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మూడు జతల యూనిఫాం బూట్లు అందిస్తుంది. ద్వారపూడి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ బూట్లు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కంకటాల మురళీకృష్ణ, మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పళ్ళ సన్యాసిరావు, జనసేన పార్టీ అధ్యక్షులు చింతా శ్రీనివాసరావు, బిజెపి అధ్యక్షులు నీలా సత్యనారాయణ, అడబాల బుల్లబులు ,వై వీరన్న ,తీగిరెడ్డి శ్రీనివాస్, తొంటా శ్రీనివాసరావు, తెల్లాకుల శివప్రసాద్, బడుగు వెంకటేశ్వరరావు, అత్తిలి ఆదినారాయణ, అత్తిలి యేసు రాజు, తామల్ల రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పసితనం నుండే ప్రకృతిని ప్రేమించడం నేర్పించాలి

### విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గ్రీన్ డే వేడుకలు

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్,చైర్మన్

**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** విద్యార్థులకు చిన్నత నం నుంచే ప్రకృతిపై ప్రేమ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో, మండల కేంద్రమైన రాయవరంలో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో "గ్రీన్ దే" వేడుకలను, శని వారం స్కూల్ ప్రిన్సిపాల్ త్రివేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు ప్రత్యేకంగా ఆకుపచ్చ దుస్తులు ధరించి, పచ్చని ఆహారం తీసుకున్నారు, పచ్చదనం ప్రాధాన్యత పై నాటికలు, పాటలు, చిత్ర ప్రదర్శనలు చేస్తూ, పృకృతి పై పలు నినాదాలను విద్యార్థులతో పలికించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ మల్లిడి శేష వేణి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శేషవేణి మాట్లాడుతూ, పిల్లలకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించేందుకు, ఈ గ్రీన్ డే కార్యక్రమం నిర్వహణ ఉపయోగపడు తుందని, భవిష్యత్ తరాలకు హరితభూమి ని అందించాలంటే విద్యార్థులకు ఇలాంటి బోధన అవసరమన్నారు, అనంతరం విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి మాట్లాడుతూ, మానవ జీవన విధానంలో ప్రతి అవసరత నిమిత్తం,






ప్రకృతిపై మనుషులు ఆధారపడి జీవిస్తున్నారని, నేటి బాలలే రేపటి పౌరులు కనుక, చిన్నతనం నుంచే ప్రకృతి పట్ల అవగాహన పెంచుతూ, పచ్చదనం,పరిశుభ్రత వంటి అంశాలపై వారికి శ్రద్ధ కలిగేలా నేర్పించడం ద్వారా, భవిష్యత్ లో ప్రకృతిని ప్రేమించే పౌరులుగా ఎదుగుతారని, ప్రకృతికి హాని చేయక, రక్షించాలనే విజ్ఞతను, చిన్నతనం నుంచి నేర్పిస్తూ పాఠశాలలో గ్రీన్ డే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కొనియాడుతూ, తమ తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. మొక్కలలో జీవం ఉందని, అది మనకు నేస్తాలు అని పిల్లలకు నేర్పిస్తూ, వృక్ష ప్రతిమలో విద్యార్థులను నిలబెట్టి, వారితో మాట్లాడించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాసం దాటిన ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె...

### నేడు 36వ రోజు...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్ :** తమ హక్కుల సాధన కోసం ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం 36వ రోజుకు చేరింది. మండపేట పురపాలక సంఘం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సుబ్బరాజు మాట్లాడుతూ 13 వేల రూపాయల జీతంతో కుటుంబాన్ని పోషించడం చాలా కష్టంగా ఉందన్నారు. దయనీయ పరిస్థితుల్లో బతుకులు గడుపుతున్నామని, ప్రభుత్వం ఇప్పటికైనా తమ పరిస్థితిని అర్థం చేసుకుని జీతాలు పెంచి చేయూత ఇవ్వాలని కోరారు. శుక్రవారం వడ్డేశ్వరం సీడీఎంఏ కార్యాలయం వద్ద రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్ కార్మికులు కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కప్పల అన్నవరం, పిట్టా ప్రవీణ్ కుమార్, సైనం భాస్కరరావు, మందపాటి గన్నయ్య, వెంకటేశ్వర్లు, తలాటి వెంకన్న, వాసంశెట్టి బాలరాజు, టేకి వెంకన్న, కప్పల సురేంద్ర, గంటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసగా రామచంద్రపురం మున్సిపల్ సమావేశం

### సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు నల్ల బ్యాడ్జితో నిరసన

రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-రామచంద్రపురంలో ఇటీవలి చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి కమిషనర్ రాజు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మరియు ఇతర టిడిపి నాయకులతో కలిసి మెప్మా సిబ్బందికి ట్యాబ్లను అందజేశారు. అయితే ఈ విషయంపై ప్రోటోకాల్ పాటించలేదంటూ మున్సిపల్ విప్ సాయి ప్రసాద్,వైస్ చైర్మన్ కోలమూరు శివాజీలు పేపర్ క్లిప్పింగులతో మున్సిపల్ సమావేశంలో నిలబడి తమ నిరసన తెలిపారు. దీనిపై కమిషనర్ వివరణ ఇస్తూ ఈ సంఘటన యాదృచ్ఛికంగా జరిగిందని, ఉద్దేశపూర్వకంగా ఎవరిని అవమానపరిచేలా కాదని తనను క్షమించాలని ఇకపై ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. చైర్ పర్సన్




శ్రీదేవి కూడా వివరణ ఇవ్వడంతో సమావేశానికి హాజరైన రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ కూడా వైసిపి కౌన్సిలర్లకు సర్ది చెప్పడంతో తమ నిరసన విరమించారు. అనంతరం 24 అంశాలతో కూడిన ఎజెండాలో మూడు అంశాల మినహా మిగతావి ఆమోదించారు. పట్టణ ప్రజలకు సరఫరా అవుతున్న త్రాగునీరు కలుషితం కావడంపై కౌన్సిలర్లు గట్టిగా నిలదీశారు. సంవత్సరానికి జనరల్ ఫండ్ నుంచి త్రాగునీరు సరఫరా నిమిత్తం కోటి యాభై లక్షలు విడుదల చేయడం జరుగుతుందని,ఆ సొమ్ము అంతా ఏమవుతుందని పట్టణ ప్రజలకు కనీసం మంచినీరు కూడా ఇవ్వాలని దుస్థితిలో మున్సిపాలిటీలో ఉందంటూ కౌన్సిలర్లు తీవ్రంగా దయబట్టారు. దీంతో కమిషనర్ ఇతర అధికారులు స్పందిస్తూ శుద్ధమైన మంచినీరు అందించేందుకు కృషి చేస్తామని,వెల్ల త్రాగునీరు ప్లాంట్ మరమ్మతులు నిమిత్తం టెండర్లు పిలిచామని తొందర్లో ఆయా పనులు పూర్తి చేసి శుద్ధమైన తాగునీరు అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి జనసేన వైసిపి కౌన్సిలర్లు శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

ఆదివారం 29 జూన్ 2025
www.viswamvoice.com




# ముగ్గురు అంతర జిల్లా దొంగల ముఠా అరెస్టు

## రూ.65 లక్షల విలువ గల చోరీ సొత్తు స్వాధీనం.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్..

**కాకినాడ క్రైమ్: విశ్వం వాయిస్ న్యూస్** రాత్రిపూట ఇంటి చోరీలు చేస్తూ, పలు కేసులలో నిందితులుగా ఉండి, తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసి రూ65లక్షల విలువ గల చోరి సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ వెల్లడించారు.నేరస్తుల వద్ద నుండి 5 జిల్లాలకు చెందిన 19 చోరి కేసులలో రు.65 లక్షల విలువ గల 582 గ్రాములు బంగారు ఆభరణాలు, 12.5 కేజీల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.ముగ్గురు ముద్దయిలను పట్టుకోవడంలో ప్రత్యేక బృందాలు అనేక ప్రయత్నాలు చేయడం జరిగిందని దాన్లో భాగంగా కొంతకాలం కాకినాడ పరిసర ప్రాంతాల్లో మరియు ఇతర జిల్లాలలో రాత్రిపూట ఇంటి చోరీలు చేస్తూ పట్టుబడకుండా తిరుగుతున్న ముగ్గురు ముద్దాయిలను కాకినాడ రూరల్ ఇన్స్పెక్టర్ డిఎస్ చైతన్యకృష్ణ రాబడిన సమాచారం మేరకు గొల్లపాలెం సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ కరప సబ్ ఇన్స్పెక్టర్ టి సునీత మరియు క్రైమ్ డిస్టెక్షన్స్ టీం సహాయంతో తాళ్లరేవు మండలం జి వేమవరం గ్రామంలో ఉన్న బొగడ శ్రీను ను ఇంటివద్ద అరెస్ట్ చేయడం జరిగిందని అదేవిధంగా తూర్పుగోదావరి కోనసీమ పశ్చిమగోదావరి జిల్లాలో 13 నేరాలకు పాల్పడి పామర్రు పోలీస్ స్టేషన్లో ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష కూడా అనుభవించడం జరిగిందని ఇతనిపై కడియం పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ కలదని, అదేవిధంగా ఎ2,ముద్దాయి పాశి శేఖర్ గతంలో తూర్పుగోదావరి కోనసీమ మరియు పశ్చిమగోదావరి జిల్లాలో నాలుగు నేరాలకు



పాల్పడడం అదేవిధంగా ఏ త్రీ పోతంశెట్టి సూర్య భాస్కర అనే ముద్దాయి గతంలో తూర్పుగోదావరి కోనసీమ పశ్చిమగోదావరి జిల్లాలో ఐదు నేరాలకు పాల్పడడం జరిగిందని పై ముద్దాయిలను ముగ్గురిని ఈరోజు సెవెన్త్ స్పెషల్ ఏజేఎఫ్ ఎగ్జిక్యూటివ్ కోర్టు కాకినాడలో హాజరు పరచడం జరిగింది,మరియు చోరి సొత్తు రికవరీ చేయడంలో విశేష ప్రతిభ కనబరచిన కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ, గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్ కుమార్, కరప ఎస్సై టి.సునీతా, ఏఎస్ఐ శ్రీనివాసరావు హెసి మోహన్ కుమార్ హెచ్ జి నరసింహారావు హెచ్ సి వి నారాయణ రెడ్డి పిసి ఏ చంద్రశేఖర్ పిసిఎం శివప్రసాద్ పిసి ఆర్ ఫణీంద్ర టిసి జీకే సురేష్ కుమార్ జివి రమణ శ్రీనివాసరావు




మరియు ఇతర సిబ్బందిని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ప్రత్యేకంగా అభినందించారు.

**ముద్దాయిల పేర్లు:-**

1. బొగడ శ్రీను ఏ బట్టి శ్రీను(42) మాధవరాయుడు పాలెం గ్రామం, కడియం మండలం, ప్రస్తుతం పంచాయతీ వీధి, .వేమవరం, తాళ్ళరేవు మండలం.
2.పాశి శేఖర్(23)కుతుకులూరు గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
3.పోతంశెట్టి సూర్య భాస్కర రెడ్డి(24) కుతుకులూరు గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం తణుకు గ్రామం %a% మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

## హెర్నియాతో బాధపడుతున్న కటకం వెంకటరమణకు దాతల సహకారంతో సమకూరిన రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట బీవిశ్వం వాయిస్ న్యూస్** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గండేపల్లి మండలం గండేపల్లి గ్రామానికి చెందిన హెర్నియా తో బాధపడుతున్న కటకం వెంకటరమణకు టిడిపి సోషల్ మీడియా సైనికుడు పసుమర్తి సుబ్రహ్మణ్యం స్పందించి సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంతో ఆ పోస్ట్ ను చూసి స్పందించిన దాతలు సహాయంతో రెండు లక్షల రూపాయలు సమకూర్చడంతో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా బాధితులు వెంకటరమణకు రెండు లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లంరెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, రెడ్డి సుబ్బారావు, చుండ్రు బ్రహ్మారాజు, సుంక విల్లి రమేష్,, ఇప్పర్ల సురేష్, దారా కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంతం తమ్మి రాజు బాబు కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నవీన్



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 28: జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పంతం తమ్మి రాజు బాబు మేనకోడలు అమ్ము ఇటీవలే మరణించడంతో శనివారం తమ్మి రాజబాబు స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా అమ్ము చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించి చిన్న వయసులోనే మరణించిన అమ్ము కు ఆత్మ శాంతి కలగాలని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం సత్యనారాయణ, బస్వా చినబాబు, జ్యోతుల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## యానాం గోదావరిలో ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిని కాపాడిన స్థానికులు

**యానాం, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్రపాలిత ప్రాంతం యానాంలోని గౌతమి గోదావరిపై ఉన్న జిఎంసి బాలయోగి వారధి పైనుండి కాకినాడకు చెందిన తలాటం శ్రీనివాసరావు అనే వ్యక్తి శనివారం బాలయోగి వారధి పైనుండి ఆత్మహత్యకు పాల్పడగా అ క్కడ స్థానికంగా ఉన్న యువకులు బోట్ల సహాయంతో అతని వద్దకు చేరుకుని బ్రిడ్జి పైనుంచి దూకిన శ్రీనివాసరావును రక్షించి, అనంతరం యానం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యానాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## లయన్స్ క్లబ్ 911వ రోజు అన్నదానం

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధిలోని తాళ్లరేవులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత చాలా సంవత్సరాలుగా అన్నదానం కార్యక్రమం ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం నాటికి 911 రోజులు నుండి అన్నదానం నిర్వహిస్తున్నారని, శనివారానికి 911 వ రోజు అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ బిళ్ళకుర్తి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో అభాగ్యులకు అన్నదానం కార్యక్రమంలో భాగంగా భోజనాలు అందజేశారు.




## ఆగష్టు 1 నుంచి తపాలా కార్యాలయాల్లో డిజిటల్ చెల్లింపులు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మన భారత దేశంలోని అన్ని తపాలా కార్యాలయాలూ ఈ ఆగస్టు 1 నుంచి డిజిటల్ చెల్లింపులను స్వీకరించ నున్నాయి. తపాలా శాఖలో సమాచార సాంకేతిక వృద్ధికి అనుగుణంగా కేంద్రం ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నది. ఈ ఆధునికీకరణలో భాగంగా ఐటీ 2.0 ప్రాజెక్ట్ కింద డిజిటల్ చెల్లింపుల పథకాన్ని ఇప్పటికే కర్ణాటక సర్కిల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. మైసూర్ హెడ్ పోస్ట్ ఆఫీస్, బాగల్ కోట్ హెడ్ పోస్ట్ ఆఫీసు మొదలైన ప్రాంతాల్లో క్యూఆర్ ఆధారిత బుకింగ్ సేవలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా దీనిని విస్తరించాలని నిర్ణయించారు. తద్వారా ఇకపై పోస్టాఫీసుల్లోనూ ఇతర యాప్ల వలె యూపీఐ ద్వారా చెల్లింపులు చేయడం సాధ్యమవుతుంది. ఈ ప్రణాళిక అమలు అవ్వటం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఫైనాన్షియల్ సేవల విస్తరణకు ఊతం ఇవ్వనుందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు తపాలా కార్యాలయాలు యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్) వ్యవస్థతో అనుసంధానం అవ్వకపోవడంతో ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులను స్వీకరించే వెసులుబాటు ఉండటం లేదు. అందువల్ల నగదు లావాదేవీలు పరిమితంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో లావాదేవీలను సులభ



తరం చేయడమే లక్ష్యంగా డైనమిక్ క్యూఆర్ కోడ్ ఆధారంగా నూతన డిజిటల్ చెల్లింపు అనువర్తనాన్ని రూపొందిస్తున్నారు. గతంలో సేల్ కౌంటర్స్లో స్టాటిక్ క్యూఆర్ కోడ్ను పోస్టల్ శాఖ ప్రవేశపెట్టినప్పటికీ, పదే పదే సాంకేతిక సమస్యలు తలెత్తడం, తరచూ ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆ విధానాన్ని నిలిపివేసారు. ఈ నేపథ్యంలో డైనమిక్ క్యూఆర్ కోడ్ ద్వారా లావాదేవీలు నిర్వహించే విధంగా కొత్త అప్లికేషన్ తీసుకొస్తూ ఉన్నామని, ఆగస్టు 1 నాటికి అన్ని పోస్టాఫీసుల్లో ఇది అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి.

# కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన షర్మిల...

## 2029 కేంద్ర రాష్ట్రాల్లో అధికారం కాంగ్రెస్ దే షర్మిల జోష్యం....






**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో చంద్రబాబు ఘోరంగా విఫలమయ్యారని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు.శనివారం రాష్ట్ర పర్యటనలో భాగంగా షర్మిల రెడ్డి కాకినాడ జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి వచ్చిన ఆమె కూటమి ప్రభుత్వం పైన వైయస్ కాంగ్రెస్ పార్టీ పైన కేంద్ర బిజెపిపై తీవ్రమైన స్థాయిలో ధ్వజమెత్తి నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా మీడియా సమావేశం లో మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీలు అన్నీ కేవలం ప్రచార ఆర్భాటాలు మాత్రమేనని, వాస్తవంలో అవి సూపర్ ఫ్లాప్ అయ్యాయని ఎద్దేవా చేశారు.
అన్ని వర్గాలకు సాయమందిస్తామన్న అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఆంక్షలు, నిబంధనలు పెట్టడం అన్యాయమని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు ఏ ఒక్కటి సరిగ్గా అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇప్పుడు ఆంధ్రులను పాలిస్తోందని తెలిపారు. పాలనా పార్టీ ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రధాని మోడీకి తొత్తుగా పనిచేస్తూ రాష్ట్ర హక్కులను కాల రాస్తున్నారని దుయ్యపట్టారు. అలాగే పోలవరం ఎత్తును తగ్గిస్తేనే నిదులుస్తామని బిజెపి ప్రభుత్వం కండిషన్ పెట్టిన సరే మాట్లాడలేని పరిస్థితిలో ఈ ప్రతిపక్ష పాలన పార్టీ ఉన్నాయని ఆక్షేపించారు. రాబోయే రోజుల్లో మళ్లీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేసి చేజిక్కించుకుంటుంది అని షర్మిల జోస్యం చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్ర ప్రజలకు కావలసిన అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, రాష్ట్రంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నా, ప్రజల సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. “మహా సముద్రం లాంటి కాంగ్రెస్” లో కలవడం ఇక్కడ ఉన్న పిల్ల పార్టీలకు అనివార్యమని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ బలంగా డిమాండ్ చేస్తోందని షర్మిల తెలిపారు ఉక్కు కోసం ఉద్యమిస్తున్న ప్రజలకు మద్దతు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునరుత్థానానికి కృషి కొనసాగుతుందని తెలిపారు. కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు నియోజకవర్గాల స్థాయిలో పర్యటనలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. పార్టీకి అంతర్గతంగా ఉన్న వర్గ పోరులను నివారించి, అందరికీ సమాన ప్రాతిపదికన అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.పాతనాయకులతో పాటు యువతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పార్టీకి కొత్త శక్తిని అందిస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా ఆమె పార్టీ కార్యకర్తలకు ధైర్యం కలిగిస్తూ, ప్రజల నమ్మకాన్ని పొందేందుకు నిరంతరంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ సి సి సభ్యులు ఎం. ఎం. పల్లంరాజు, జిల్లా అధ్యక్షులు మాదేపల్లి చిట్టి బాబు, రాష్ట్ర కిసాన్ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు, మల్లి పూడి రాంబాబు, మట్టా శివ ప్రసాద్, పబ్బినీడి కృష్ణ, దాట్ల గాంధీ రాజు తో బాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ ఛానల్ ఆఫీసుపై గాడిని ఖండించిన నాయకులు

**యానాం, తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్రపాలిత ప్రాంతం యానం మరియు కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలానికి చెందిన స్థానికులు శనివారం మహా న్యూస్ ఛానల్ కేంద్ర కార్యాలయం హైదరాబాదులో ఉన్న కార్యాలయం పై దుండగులు దాడి చేయడం దారుణమని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి మీడియాపై దుష్టశక్తులు మీడియాను లొంగ తీసుకునే విధంగా ప్రయత్నాలు చేయడం బాధాకరమని, ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చేరవేసే విధంగా మీడియా పని చేస్తుంటే, అటువంటి మీడియా కార్యాలయాలపై దుర్మార్గమైన క్రియల ద్వారా మీడియా ఆఫీసుకు ఆస్తి నష్టం కలిగించడం, ఇలాంటి దుశ్చర్యలు ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు కొందరు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు .హైదరాబాద్ మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలి. మహా టీవీపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కథనాలు,ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే, తెలియజేయవచ్చు. వివరణ కోరవచ్చు, ఖండన అడగవచ్చు. ఇటువంటి దాడులు క్షమార్హం కాదు. మహా యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నాను. స్థానికులు నాయకులు సంఘీభావం తెలియజేశారు.

## ఐవిఆర్ఎస్ కాల్స్ నుండి మినహాయింపు ఇవ్వాలి.....



**కాకినాడకలెక్టరేట్: విశ్వం వాయిస్ న్యూస్** పంచాయతీ కార్యదర్శులకు ఐవిఆర్ఎస్ కాల్స్ నుండి మినహాయింపు నివ్వాలని కోరుతూ పెద్దాపురం మండలానికి చెందిన అన్ని పంచాయతీల కార్యదర్శులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించి కలెక్టరేట్ బయట తమ నిరసన వ్యక్తం చేశారు. ఉదయం 6 గంటలకు పంచాయతీకి విధులకు వెళ్లి పారిశుద్ధ పని నుండి తనిఖీలు చేయాలని ఆదేశించడం తగదన్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పనిచేయడం ఒత్తిడి, ఆందోళన తోపాటు తమ ఇంట వద్ద పనులు చేసుకోలేకపోతున్నామన్నారు. అందువల్ల ఐవిఆర్ఎస్ కాల్స్ నుండి మినహాయింపు ఇవ్వాలని అలాగే ప్రతిభ కనబరచ్చని వారికి నోటీసులు జారీ చేయడం తగదన్నారు. తక్షణమే పంచాయతీ కార్యదర్శులను ఇబ్బంది పెట్టే చర్యలను మానుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మహిళా కార్యదర్శులకు ఇది చాలా ఇబ్బందికరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఏపీయూడబ్ల్యూజే కాకినాడ జిల్లా శాఖ

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్** ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి ని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే స్వాతి ప్రసాద్ కాకినాడ జిల్లా అధ్యక్షులు డి అంజిబాబు కార్యదర్శి అర్జున్ ఖండించారు .హైదరాబాద్ లోని మహా టీవీ కార్యాలయంపై దాడి పట్ల విచారం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదని వారన్నారు . మహా టీవీ ఎండి అండ్ చైర్మన్ వంశీ కి మహా టీవీ టీమ్ కి జర్నలిస్ట్ లకు కాకినాడ జిల్లా శాఖ సంఘీభావం ప్రకటించారు. ఈ దాడికి నిరసనగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపడుతున్నట్లు వారు తెలిపారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

ఆదివారం 29 జూన్ 2025
www.viswamvoice.com





# ఆవిష్కరణలు, పరిశోధన ద్వారానే దేశాభివృద్ధి సాధ్యం

- దేశ సమస్యలకు శాస్త్ర పరిశోధనలు పరిష్కారం చూపాలి
- పరిశ్రమలు పరిశోధనపై దృష్టి సారించాలి
- మన ఆలోచనలు భేష్.. కానీ ఉత్పత్తుల్లో వెనుకబడ్డం
- ప్రఖ్యాత మిస్సైల్ శాస్త్రవేత్త వి. కె. సారస్వత్





**రాజమహేంద్రవరం , విశ్వం వాయిస్ న్యూస్** దేశం ఎదుర్కొంటున్న పోషకాహార లోపం, శిశు మరణాలు, మాతృ మరణాలు వంటి సమస్యలకు సైన్స్ ఆధారిత పరిష్కారాలు అవసరమని, మన శాస్త్ర పరిశోధనలు ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపాలని నీతి ఆయోగ్ సభ్యుడు, ప్రఖ్యాత మిస్సైల్ శాస్త్రవేత్త, పద్మభూషణ్ అవార్డు గ్రహీత వి. కె. సారస్వత్ అన్నారు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ సహకారంతో రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ విశ్వ విద్యాలయం నిర్వహిస్తున్న రెండు రోజుల సెమినార్ లో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. "వికసిత భారత్-2047" కోసం పరిశోధనలు, నవీకరణలను ఉపయోగించటం" అనే అంశంపై ప్రసంగిస్తూ... వికసిత భారత్ అంటే కొందరి దృష్టిలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందడమైతే, మరికొందరి దృష్టిలో ధనవంతులు పెరిగి అమెరికాలా మారడం అని, ఇంకొందరి దృష్టిలో పేదరికం పోవడం అని .. ఇలా భిన్న అభిప్రాయాలు ఉన్నాయని చెప్పారు. వాస్తవానికి వికసిత భారత్ అనేది అభివృద్ధి చెందిన దేశం కోసం రూపొందించిన రోడ్డు మ్యాప్ అని చెప్పారు. ఒకసారి పెరిగి, మరోసారి తగ్గే విధంగా కాక ఆర్థిక వృద్ధి సుస్థిరంగా కొనసాగే స్థితి వికసిత భారత్ లో ఉంటుందని చెప్పారు. 30 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందడం, రక్షణ, శాస్త్ర, సాంకేతిక రంగాలలో స్వయం సమృద్ధి సాధించడం, సుస్థిరతను, కార్బన్ న్యూట్రాలిటీని సాధించడం వంటి లక్ష్యాలను ప్రధాని నరేంద్ర మోది నిర్దేశించారని చెప్పారు. వీటి సాధనకై పరిశోధనలు అవసరమని, పరిశోధనల ద్వారా ఆర్థిక వ్యవస్థ ఉత్తేజిత మవుతుందని తద్వారా దేశం గ్లోబల్ లీడర్ గా మార్పు చెందుతుందని చెప్పారు. మనం డిజిటల్ ఎకానమీపై దృష్టి సారించాలని 2030 నాటికి ఒక ట్రిలియన్ డిజిటల్ ఎకానమీ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. సెమీ కండక్టర్లు, కృత్రిమ మేధా మొదలైన అంశాలలో పరిశోధన ద్వారా స్వయం సమృద్ధి సాధించి ఆత్మ నిర్భర భారత్ గా మారవచ్చని చెప్పారు. ఆరోగ్య రంగం సహా ఇతర అనేక అంశాలలో స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. మన జిడిపిలో 62 శాతం సేవల రంగం నుంచి వస్తుంటే, కేవలం 14 శాతం మాత్రమే తయారీ రంగం నుంచి వస్తోందని ఇది ఒక ప్రధాన సమస్య అని అన్నారు. తమ దేశ జిడిపి లో చైనా 2.6 శాతం, దక్షిణ కొరియా 4.9 శాతం, ఇజ్రాయిల్ 6.3 శాతం పరిశోధన రంగం (ఆర్ అండ్ డి)పై ఖర్చు చేస్తుంటే మనం మాత్రం కేవలం 0.64 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నామని చెప్పారు. 1980 కి ముందు సాధారణంగా ఉన్న దక్షిణ కొరియా రెండు దశాబ్దాలలో ఎలక్ట్రానిక్స్, బయో టెక్నాలజీ రంగాలలో విశేషమైన పురోగతి సాధించిందన్నారు. ఆ దేశ పరిశ్రమలు ఇన్ హౌస్ రీసర్చ్ (పరిశోధన) పై పరిశోధనలు చేయడం వల్లే ఇది సాధ్య మైందని చెప్పారు. మన దేశంలో మాత్రం పరిశోధనలు కేవలం ప్రభుత్వ రంగానికే పరిమితమయ్యా యని, ఈ పరిస్థితి మారాలని, పరిశ్రమలు పరిశోధనలపై ఖర్చు చేయాలని సూచించారు. మంచి పరిశోధన ద్వారా ఎక్కువ పేటెంట్లు పొందవచ్చని, తద్వారా హై టెక్నాలజీ స్టార్ట్ అప్స్ ఏర్పడి ప్రపంచ పోటీలో నెగ్గుకు రావడం సాధ్యమవుతుందని అన్నారు విలువ జోడింపే నూతన ఆవిష్కరణ (ఇన్నోవేషన్) లక్ష్యం అన్నారు. ప్రస్తుతం విద్యార్థుల దృష్టి అంతా కంప్యూటర్ సైన్స్ పైనే ఉందని, ఇదే పరిస్థితి కొనసాగితే దేశంలో రైల్వేలు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు వంటి వాటికి మానవ వనరుల కొరత ఏర్పడు తుందన్నారు. 2047 నాటికి 100 గిగా వాట్ల అణు శక్తి అవసరమని, అందుకే న్యూక్లియర్ సైన్స్ చదివితే మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. నవీకరణను ఇంక్రిమెంటల్ ఇన్నోవేషన్, బ్రేక్ తూ ఇన్నోవేషన్ అని రెండు రకాలుగా చెప్పవచ్చని, ప్రస్తుతం దేశానికి రెండవది అవసరమని, దీని ద్వారా అద్భుత ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. ఇన్నోవేషన్ కి పెట్టుబడి తో పాటు మార్కెట్ కూడా అవసరమని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల 2014 లో ప్రపంచ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జి ఐ ఐ)లో 76 వ స్థానంలో ఉన్న దేశం ప్రస్తుతం 39 వ స్థానానికి చేరుకుందని చెప్పారు. ప్రస్తుతం మనది మూడవ అతిపెద్ద అంకుర వ్యవస్థని, 2023లో గంటకు మూడు చొప్పున స్టార్ట్ అప్స్ నమోదయ్యాయని, ప్రస్తుతం 118 యునికార్న్ స్టార్ట్ అప్ లు ఉన్నాయని చెప్పారు. మేధావలస, టెక్నాలజీ ట్రాన్స్ఫర్ వేగంగా జరగకపోవడం, నిధుల కొరత, పరిశోధనలపై తక్కువ ఖర్చు చేయటం, స్వయం ప్రతిపత్తి లేకపోవడం వంటి సమస్య లను అధిగమించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ కే. వి.వి. సత్యనారాయణ రాజు మాట్లాడుతూ.. వికసిత భారత్ లక్ష్యానికి ఆంధ్రప్రదేశ్ కూడా తోడ్పాటు అందిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో క్వాంటం వ్యాలీ ఏర్పాటవుతుందని, కృత్రిమ మేధ పై దృష్టి సారిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిజియు ప్రో ఛాన్సలర్ కె. శశికిరణ్ వర్మ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ యు. చంద్రశేఖర్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.వి. బి. రాజు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.ఏం.ఏం.ఎస్. శర్మ, ఆర్ అండ్ డి అడ్వైజర్ ప్రొఫెసర్ శిశిర్ సాహు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ మనుగడను సుస్థిరం చేసిన పి. వి.



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కష్టకాలంలో దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, భారతదేశ మనుగడను సుస్థిరం చేసిన అపరచాణక్యుడు పీవీ నరసింహారావు అని మాజీ శాసనసభ్యుడు రౌతు సూర్యప్రకాశరావు అన్నారు. పి. వి. 104 వ జయంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక స్వాతంత్ర సమరయోధుల పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి. వి మరణానంతరం యావత్ భారత దేశంలో మొట్ట మొదటి విగ్రహాన్ని రాజమండ్రిలో నెలకొల్పడం తన అదృష్టం అన్నారు. సమితి కన్వీనర్ మాదిరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ,ఆంధ్ర కేసరి యువజన సమితికి పీవీ నరసింహారావు జీవితకాల సభ్యుడని, ఆయన ప్రోత్సాహంతోనే సమితి విద్యాలయాలు స్థాపించిందని తెలిపారు. సమితి పూర్వాధ్యక్షులు దేశి రెడ్డి బలరామ నాయుడు మాట్లాడుతూ, ప్రతి ఏటా క్రమం తప్పకుండా పి. వీ. జయంతి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మద్దూరి అన్నపూర్ణయ్య సేవాసమితి కార్యదర్శి బెజవాడ రంగారావు మాట్లాడుతూ, పి వి గారు శ్రీమంతుల కుటుంబంలో పుట్టినప్పటికీ సాధారణ జీవితం అనుభవించారని, ఇందిరా గాంధీ కుటుంబానికి విధేయుడు గా ఉండే వారని అన్నారు , సమాజ సేవకులు పివి కృష్ణారావు, సమితి సభ్యులు దుర్వాసుల సత్యనారాయణ, రఘుపాత్రుని సాయిబాబా, గుడిపూడి సునీల్ గౌతమ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్, జూన్ 28:** తూర్పుగోదావరి జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప్రశాంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే ) జిల్లా కన్వీనర్, రాష్ట్ర కార్యదర్శి, ఎం.శ్రీరామమూర్తి, ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కె . పార్థసారధిలు జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రశాంతిని కలిసి ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ 50శాతం కల్పించేలా గత ఏడాది మాదిరిగా ఉత్తర్వులు జారీ చేయాలని ఇటీవల కోరడం జరిగింది. ఆ వినతిపై స్పందించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రశాంతి ఈనెల 26న ఇందుకు సంబంధించిన సర్కులర్ జారీ చేశారు. 2025-2026 విద్యా సంవత్సరంలో ఈ ఉత్తర్వులు అమలయ్యేలా జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ లు తగిన చర్యలు తీసుకోవాలని ఆ సర్కులర్ లో జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రశాంతికి ఏపీయూడబ్ల్యూజే, డి రాజమండ్రి ప్రెస్ క్లబ్ తరపున ఎం శ్రీరామమూర్తి, కె పార్థసారథి కృతజ్ఞతలు తెలిపారు... ఈ విషయం లో జర్నలిస్టు మిత్రులకు ఏదైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేశారు..

## సీతానగరం మండలం, కూనవరంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్సల అనంతరం సి ఎం ఆర్ ఎఫ్ కి దరఖాస్తు చేసుకున్న వారికి రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి బాధితులకు అందజేశారు. కూనవరం గ్రామానికి చెందిన బొలిపే సుశీలకు రూ. 25541/-విలువైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులను అందుకున్న బాధిత కుటుంబసభ్యులు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యాటక హబ్‌గా రాజమహేంద్రవరం..

**గోదావరి రివర్ ఫ్రంట్ - అఖండ గోదావరి ప్రాజెక్టులు ఒక చరిత్రగా నిలుస్తాయి**

**స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి**

**రివర్ ఫ్రంట్ పనుల పరిశీలనలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రిని పర్యాటకహబ్ గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, రివర్ ఫ్రంట్, అఖండ గోదావరి ప్రాజెక్టులు ఒక చరిత్రగా నిలుస్తాయని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ( వాసు) అన్నారు. శనివారం ఆయన అధికారులతో కలిసి గోదావరి రివర్ ఫ్రంట్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రివర్ ఫ్రంట్ పనులు ఆరునెలల్లో పూర్తవుతాయని చెప్పారు. గోదావరి గట్టున ఉన్న ప్రముఖుల విగ్రహాలు మరింత అందంగా తీర్చిదిద్ది పునః ప్రతిష్ట చేస్తామని తాను ముందునుంచి చెబుతున్నానని, ఇదే విషయాన్ని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి కూడా స్పష్టం చేశారని ఆయన అన్నారు. పురోహితులకు ఇబ్బంది లేకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారని ఆయన చెప్పారు. రివర్ ఫ్రంట్, అఖండ గోదావరి ప్రాజెక్టుల వల్ల స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. ఈ ప్రాజెక్టులతో రాజమండ్రి పరిసరాల్లో పర్యాటక శోభ సంతరించుకుందని ఆయన అన్నారు. రివర్ ఫ్రంట్ పనులు ప్రజలు చూసేందుకు భద్రత కారణాల రీత్యా ఇప్పుడు కుదరదని, పిల్లలు జారి పడే



అవకాశం ఉందని ఆయన అన్నారు. అందుకే గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేసి లోపల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. తమ హయాంలో అలా చేద్దామను కున్నామని, ఇలా చేద్దామను కున్నామని ఒకాయన డప్పు కొట్టుకుంటున్నాడని, ఎవరి హయాంలో జరిగిందనేది ముఖ్యమని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పని చేస్తుందని, నిర్మాణాత్మకంగా ఎవరు సలహాలు సూచనలు ఇచ్చినా స్వీకరిస్తామని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన వెంట ఉన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం.

- జూలై 30నాటికి నాటుసారా రహిత మండలం.
- మండలంలో విద్యార్థులకు వసతిగృహాల కొరత.




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండల ప్రజా పరిషత్ సమావేశహాల్లో అధ్యక్షురాలు వుల్లి సూర్యకుమారి బుజ్జిబాబు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు. శనివారం కోరుకొండ ఎస్సీ బాలికల వసతిగృహం లేక సుమారు 30మంది బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొత్త భవనం నిర్మాణం చేపట్టే వరకు బాలికలకు వసతి కల్పించాలని సోషల్ వెల్ఫేర్ బాలికల వసతిగృహం అధికారిణ ప్రభావతి ఆవేదన వ్యక్తం చేశారు. హార్టికల్చర్ అధికారిణి సౌమిత్ర మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ఆయిల్ ఫామ్ రైతులకు 100% రాయితీతో పాటు నాలుగేళ్ల పాటు సబ్సిడీపై ఎరువులు అందిస్తున్నామన్నారు. తీగ కూరగాయలకు హెక్టార్ కు 5,250 రూపాయలు రైతులకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. గుమ్ము లూరు సర్పంచ్ నక్కా రాంబాబు మాట్లాడుతూ నాటుసారా వల్ల తమ గ్రామంలో ప్రాణాలు కోల్పోతున్నారని, యువత శారీరకంగా నిర్వీర్యమైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం నాటుసారా నిర్మూలనకు నవోదయ 2.0 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, జూలై 30 నాటికి మండలాన్ని నాటుసారా రహిత మండలంగా తీర్చిదిద్దుతామన్నారు. బెల్ట్ షాపు నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టమన్నారు. వ్యవసాయశాఖ ఏడిఏ మల్లికార్జునరావు మాట్లాడుతూ కోరుకొండలో సుమారు 500 మంది రైతులకు తమ భూములు దేవస్థానం భూములుగా చూపించడం వల్ల అన్నదాత సుఖీభవకు అనార్హులుగా ఉన్నారని, ఈ ఏడాది కౌలు రైతులకు పెట్టుబడి సాయం రావడం లేదన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కచ్చా డ్రైన్లు తవ్వడానికి అనుమతిస్తున్నామన్నారు. ఆయా సర్పంచ్లు వర్ష కాలంలో ఉపాధి హామీ సిబ్బందిని వినియోగించుకోవచ్చు అన్నారు. పంచాయతీ విస్తరణఅధికారి ప్రతాప్ మాట్లాడుతూ మండలంలో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే సిబ్బంది కొరత వాస్తవమేనని, పంచాయతీలలో నిధులు కొరత వెంటాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, ఏ డి ఏ మల్లికార్జునరావు, డిప్యూటీ తాసిల్దార్ సాయి రామ్, వైస్ ఎంపీపీ బొరుసు నాగమణి, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌కు పౌర సన్మానం

**దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరగనున్న సన్మాన సభకు ఎస్సీల్లో ఉన్న 62ఉపకులాలు పాల్గొవాలి**

**దళిత ఐక్యవేదిక కన్వీనర్ బోయిలపల్లి సుందరయ్య పిలుపు**




**రాజమహేంద్రవరం , విశ్వం వాయిస్ న్యూస్,జూన్ 28 :** మాజీ మంత్రి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ కు ఘన సన్మానం జరుగుతుందని దళిత ఐక్యవేదిక కన్వీనర్ బోయిలపల్లి సుందరయ్య, దళిత నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, తాళ్లూరి విజయ కుమార్ ,ఖండవల్లి లక్ష్మీ, నీలాపు వెంకటేశ్వరరావు,మద్దాల కొండలరావు పిలుపు నిచ్చారు. శనివారం రాజమండ్రి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటివరకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమించలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సామాజిక న్యాయంలో భాగంగా మొట్ట మొదటిసారిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ విద్యావేత్త,మాజీమంత్రి,కొత్తపల్లి శామ్యూల్ జవహర్ ను రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ కు ఈనెల 29వ తేదీ ఆదివారం సాయంత్రం 4గంటలకు ఘన సన్మానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందుగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్ ను కోటిపల్లి బస్టాండ్ నుంచి దళిత ఐక్యవేదిక నాయకుల ఆధ్వర్యంలో ఊరేగింపుగా శ్యామల సెంటర్ నుంచి ట్రైనింగ్ కాలేజీ మీదుగా చర్చిపేట వద్ద ఉన్న మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసిన నివాళ్ళు అర్పిస్తారని తెలిపారు. అక్కడి నుంచి ఊరేగింపుగా జాంపేట వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జాంపేట,ఆనంద్ రీజన్సీ పందిరి హాల్ లో దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రి, ఏడు నియోజకవర్గాల శాసనసభ్యులు ప్రముఖులు మేధావులు విచ్చేయుా చున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీమంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి,సీఎం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ (క్యాబినెట్ మినిస్టర్) పెందుర్తి వెంకటేష్ , రాజమండ్రి నగర శాసనసభ సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు),రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి,కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం,శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు , రాజానగరం శాసనసభ్యులు, బత్తుల బలరామకృష్ణ ,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి ,ఎమ్మెల్సీ సోము వీర్రాజు , ఎమ్మెల్సీ పెరాబత్తుల రాజశేఖర్ , రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి,ఏపీ ఎస్ ఎస్ డిసిచైర్మన్ బూరుగుపల్లి శేషారావు, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకటరావు ,మాల కార్పొరేషన్ డైరెక్టర్ మద్దా మణి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీల్లో ఉన్న 62 ఉపకులాల మేధావులు,విద్యావేత్తలు, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. విలేకరుల సమావేశంలో దళిత ఐక్యవేదిక నాయకులు దార ఏసురత్నం, చాపల రాజు, తగరం సురేష్, డాక్టర్ ఖండవల్లి లక్ష్మి, బొర్రా చిన్ని,యర్రం శెట్టి రాజకుమార్, పసలపూడి శ్రీనివాస్,రాయి అప్పన్న,అర్థాల కుమార్, బంగారు నాగేశ్వరరావు, మామిడి శ్రీనివాస్, యార్లగడ్డ జాన్ సుందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిహారిక సినిమా నాయిక..



2024లో విడుదలై విమర్శకుల ప్రశంసలతోపాటు బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అయిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. యూత్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అందించిన గద్దర్ అవార్డ్స్‌లో జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డుని సొంతం చేసుకుంది. అలాగే చిత్ర దర్శకుడు యదు వంశీకి ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా కూడా అవార్డ్ వచ్చిన విషయం తెలిసిందే. తొలి ప్రయత్నంలోనే అందరినీ మెప్పించిన ఈ సక్సెస్‌ఫుల్ బ్యానర్‌లో ఇప్పుడు రెండో సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందనున్న రెండో సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. 'మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్' చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సోలో హీరోగా ఆయన నటిస్తున్న తొలి సినిమా ఇదే. గతంలో నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. ఈ చిత్రంలో సంగీత్ శోభన్ సరసన హీరోయిన్‌గా నయన్ సారిక నటిస్తుంది. 'ఆరు, క' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన ఆమె పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ నిర్మించిన జీ5 'హలో వరల్డ్', సోనీ లివ్ 'బెంచ్ లైఫ్' వంటి వెబ్ సిరీస్‌లతో తెలుగుకి పరిచయం అయ్యారు. ఇంకా ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శీను, సుఖ్వీందర్ సింగ్, అరుణ భిక్షు తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. నిహారిక కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రానికి మానస శర్మ కథ అందించగా, మహేష్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు.

# మహేష్ బాబు సినిమాలో బిగ్ బాస్ బ్యూటీ !

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమాలో చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో మహేష్ బాబు డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే ఈ సినిమాలో మరికొంతమంది స్టార్ హీరోలు కూడా నటిస్తున్నారు. ఈ సినిమాను పాన్ వరల్డ్ మూవీగా తెరకెక్కిస్తున్నాడు రాజమౌళి. ఇదిలా ఉంటే ఇప్పుడు మహేష్ బాబుకు సంబంధించిన వార్త ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. మహేష్ బాబు సినిమాలో బిగ్ బాస్ బ్యూటీ నటించింది. ఆమె ఎవరో తెలుసా.? బిగ్ బాస్ హౌస్ లో తన ఆటతో ఆకట్టుకుంది హాట్ బ్యూటీ అశ్విని. బిగ్ బాస్ హౌస్ లో తన ఆటతో పాటు గ్లామర్ పరంగాను ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అశ్విని. ఇక ఈ ముద్దుగుమ్మ బిగ్ బాస్ హౌస్ లోకి రాక ముందు ఎక్కువ మందికి తెలియదు. ఆమె పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలోనూ అశ్విని నటించింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఆ సినిమా మరేదో కాదు. సరిలేరు నీకెవ్వరు. మహేష్ బాబు హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో హీరోయిన్ గా రష్మిక నటించింది. అయితే రష్మిక అక్క పాత్రలో అశ్విని నటించింది. రష్మిక పెద్దక్క పాత్రలో హరితేజ నటించగా.. రెండో అక్కగా నటించింది అశ్విని శ్రీ. ఈ సినిమాలో ట్రైన్ ఎపిసోడ్ హైలైట్ అనే చెప్పాలి. ఆ సీన్ లో అశ్విని కనిపిస్తుంది. ఈ విషయాన్నీ చాలా మంది నోటీస్ చేసి ఉండరు. ఇప్పుడు అశ్విని బిగ్ బాస్ పుణ్యమా అని క్రేజ్ తెచ్చుకోవడంతో ఆమె నటించిన సినిమా సీన్స్ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. హాట్ హాట్ ఫోటోలు వీడియోలతో కుర్రకారును కవ్విస్తుంది అశ్విని. ఈ వారం నామినేషన్స్ అశ్విని కూడా ఉంది.



# చెత్తగా నటించావ్.. పోయి మానిటర్‌లో చూస్కోపో అని తిట్టడంతో ఏడ్చేశా..



విమర్శలు అందుకోని సెలబ్రిటీలు ఉండరు. ఏదో ఒక సందర్భంలో, ఏదో ఒక సినిమా రూపంలో వారు విమర్శలపాలవుతూనే ఉంటారు. హీరోయిన్ కీర్తి సురేశ్ కూడా అలా తిట్లు తినే ఇక్కడివరకు వచ్చిందట! ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ఉప్పు కప్పురంబు. సుహాస్ కీలక పాత్ర పోషించిన ఈ మూవీ అమెజాన్ ప్రైమ్‌లో జూలై 4న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో కీర్తి సురేశ్ తనను బాధపెట్టిన ఓ సంఘటనను చెప్పుకొచ్చింది.

**ఇప్పటికీ బాగా గుర్తు**

కీర్తి మాట్లాడుతూ.. ప్రియదర్శన్ సర్ డైరెక్ట్ చేసిన మలయాళ చిత్రం(గీతాంజలి)తో కథానాయికగా నా జర్నీ మొదలైంది. అప్పుడు జరిగిన ఓ సంఘటన నాకు చాలా బాగా గుర్తుంది. ఓ సన్నివేశం షూటింగ్ అయ్యాక.. ఎంత చెత్తగా చేశావో తెలుసా? వెళ్లి మానిటర్ చూసుకోపో అని తిట్టాడు. నాకు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. నాకు అది మొదటి సినిమా కావడంతో ఏడ్చేశాను. ఆయన అందరినీ అలానే అనేస్తాడు. ఆయన కూతురు, నటి కళ్యాణి ప్రిదయర్శన్‌ను కూడా అలాగే తిట్టేవాడు.

**అంతదాకా తెచ్చుకోను**

కానీ ఉప్పుకప్పురంబు డైరెక్టర్ అని శశి మాత్రం నటీనటులకు చాలా స్వేచ్ఛ ఇస్తాడు. ఈయన ఆవేశంతో తిట్టేవరకు పరిస్థితులు చేయిదాటిపోనివ్వను. అప్పటికే ఆయన చెప్పిన సీన్‌లో బాగా నటిస్తాను. ఇంకో విషయమేంటంటే.. ఈ డైరెక్టర్ మంచి నటుడు కూడా! చాలామంది డైరెక్టర్లు చెప్తారంతే.. కానీ ఈయన ఎలా యాక్ట్ చేయాలని చేసి చూపిస్తాడు అని కీర్తి సురేశ్ చెప్పుకొచ్చింది. గీతాంజలి చిత్రంతో హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన కీర్తి సురేశ్.. తెలుగులో నేను శైలజ, నేను లోకల్, మహానటి, రంగ్‌దే, దసరా, సర్కారువారిపాట వంటి పలు చిత్రాల్లో నటించింది. కల్కి 2898 ఏడీ చిత్రంలో ప్రభాస్ వాడే కారుకు వాయిస్ ఓవర్ ఇచ్చింది.



# ఎస్.జె.సూర్య దర్శకత్వంలో 'కిల్లర్'

దాదాపు పది ఏళ్ల విరామం తర్వాత మళ్లీ దర్శకుడిగా రీఎంట్రీ ఇవ్వడానికి ఎస్.జె. సూర్య సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో రూపొందు తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'కిల్లర్'. ఈ చిత్రంలో ఆయన హీరోగానే కాకుండా కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా సమకూరుస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ గొకులం మూవీస్ (గోకులం గోపాలన్ నేతృత్వంలో) ఎస్‌జె సూర్య సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగు, మలయాళ, కన్నడ తదితర భాషలలో విజయవంతమైన చిత్రాలను నిర్మించిన గొకులం మూవీస్ ఈ సినిమాతో తమిళ సినీ రంగంలోకి ఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా వి.సి.ప్రవీణ్, బైజు గోపాలన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కృష్ణమూర్తి వ్యవహరిస్తున్నారు. 'వాలి', 'ఖుషీ', 'న్యూ' వంటి క్లాసిక్ హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన ఎస్‌జె సూర్య ఈ సినిమాకు భారీ తారాగణాన్ని తీసుకొస్తున్నారు. అంతే కాదు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఐదు భాషలలో విడుదల కానున్న ఈ చిత్రం శుక్రవారం పూజా కార్యాక్రమాలతో ప్రారంభమైంది. హీరో కార్తీ హాజరై టీమ్‌ని అభినందించారు. 'కిల్లర్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకునే స్థాయి సినిమా ఇవ్వాలనే సంకల్పం మాది. దేశవ్యాప్తంగా ప్రతిభ గల నటులు, సాంకేతిక నిపుణుల భాగస్వామ్యంతో ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయే చిత్రంగా రూపొందించబోతున్నాం' అని నిర్మాతలు తెలిపారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com